WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం



వరంగల్

బుధవారం 23 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం


# ఏఈవోల సస్పెండ్

నాలుగు జిల్లాల్లో 15 మంది సస్పెన్షన్.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

రైతు బీమా ఇప్పించడంలో జాప్యమంటూ నెపం

డిజిటల్ సర్వేకు నిరాకరణ వల్లే అని ఏఈవోల ఆరోపణ



**మహబూబాబాద్**

వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవో)లపై సర్కారు కక్ష కట్టినట్లుగా స్పష్టమవుతున్నది. ఉమ్మడి వరంగల్‌లోని నాలుగు జిల్లాల్లో 15మంది ఏఈవోలను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో హనుమకొండ జిల్లా నుంచి ఐదుగురుండగా, కాజీపేట మండలంలో ఇద్దరు, శాయంపేటలో ఇద్దరు, ఐనవోలులో ఒక్కరున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఏఈవోలను సస్పండ్ చేయగా, మహదేవపూర్‌కు చెందిన ధర్మేందర్, కాటారం మండలంలోని చిదినెపల్లి క్లస్టర్‌కు చెందిన రాజన్న, చింతకానిలో దివ్యజ్యోతి, మహాముత్తారం మండలం స్తంభంపల్లి(పీపీ) క్లస్టర్‌కు చెందిన శివకృష్ణ ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం ఏఈవో అఖిల్ కుమార్, గార్ల నుంచి కిరణ్, పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి క్లస్టర్‌లో పనిచేసున్న యశస్వినిపై సస్పెన్షన్ వేటు పడింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం - మిగతా3లో

## వసతులు ఫుల్..

# స్టూడెంట్స్ నిల్ ..

ఇద్దరు టీచర్లకు.. ఒక్క స్టూడెంట్ కూడా లేదు

అటెండెన్స్ కోసమే వస్తున్న టీచర్లు

**దామెర, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):**

పాఠశాలలో కావలసిన వసతులు అన్ని ఉన్నాయి. కాని పాఠాలు చెపుదామంటే స్టూడెంట్స్ లేరు. ఇక పొద్దంతా చేసేదేమి లేక ఉపాధ్యాయులు ఆఫీస్ రూమ్ లో కూర్చుండి పోతున్నారు. కొన్ని స్కూల్స్ లో కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉంటారు. మూత్రశాలలు లేవని, మధ్యాహ్న భోజనాలు వండటానికి వంట గది లేదు అనే అనేక ఇబ్బందులు కనిపిస్తూ ఉంటాయి. ఇక్కడ అందుకు విరుద్ధం. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థులు లేక పాఠశాల వెళ వెళ బోతుంది. హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని పాఠశాలలో ఇద్దరు టీచర్లు ఉన్నారు. - మిగతా3లో





## ఉపాధిలో

# పూడిక పనుల్లేవ్..

వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు

ఇక ఫీల్డ్, ఫీడర్ చానల్స్, మట్టి రోడ్లే దిక్కు

పండ్ల తోటలు, ఫాంపాండ్లకూ ప్రాధాన్యత

గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి అందిన ఆదేశాలు

వరి, పత్తి పంటలవైపే మొగ్గు చూపుతున్న రైతులు

కష్టంగా మారుతున్న కూలీలకు పని దినాల కల్పన

క్షేత్రస్థాయిలో పనులను గుర్తిస్తున్న అధికారులు



**శాయంపేట**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇకనుంచి పూడిక పనులుండవు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో చెరువులు, కుంటల్లో పూడిక పనులు చేపట్టొద్దని డీఆర్డీఏ అధికారులు సూచనలు జారీ చేశారు. ఈ క్రమంలో కూలీలకు అధిక పనిదినాలు కల్పిస్తున్న ఈ పనులను ఎత్తేయడంతో తీవ్ర ప్రభావం పడుతుందని కింది స్థాయి - మిగతా3లో

# ఉపాధిలో పూడిక పనుల్లేవ్..

-మొదటిపేజీ తరువాయి

అధికారులు చెబుతున్నారు. 2025-26లో అమలు చేసే పనుల విషయమై క్షేత్ర స్థాయిలో లేబర్ బడ్జెట్, ఉపాధి ప్రణాళిక తయారీలో అధికారులు నిమగ్నమయ్యారు. గ్రామాలకు వెళ్లి సర్వే చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉపాధిలో 256 పనులను గుర్తించే వీలున్నది. అయితే గ్రామాల్లోని కూలీలు చెరువులు, కుంటల్లో పూడిక తీత పనులకే పెద్ద సంఖ్యలో వస్తున్నారు. పని దినాల టార్గెట్ చేరాలంటే ఈ పనులే చేయాల్సి ఉంటుంది. తాజాగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో పూడిక పనులుండవని, గ్రామ స్థాయిలో ఉన్న పనులతో ప్రణాళికలు తయారు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆదేశించినట్లు శాయంపేట మండల ఈజీఎస్ ఏపీవో అనిత చెప్పారు. గతంలో పనులు జరిగిన చెరువుల్లో మూడేళ్ల వరకు పూడిక పనులు చేపట్టొద్దని సూచించినట్లు తెలిపారు. దీంతో ఎప్పటిలాగే గ్రామాల్లో ఫీల్డ్, ఫీడర్ చానల్స్, మట్టి రోడ్ల పనులను గుర్తిస్తున్నారు. అలాగే చెక్‌డ్యామ్‌ల వద్ద పేరుకుపోయిన మట్టి తొలగింపు పనులు చేపట్టేందుకు అనుమతిచ్చారు. ఎస్సారెస్పీ కాల్వల్లో జంగిల్ క్లియరెన్స్, డీసిల్టింగ్ పనులు గుర్తిస్తున్నారు. అయితే వీటిల్లో పెద్ద ఎత్తున పూడిక ఉండటంతో పనులు చేపట్టాలా? వద్దా? అనే అయోమయంలో పడుతున్నారు.

**పనిదినాల కల్పన కష్టమే..**

ఫీడర్ చానల్‌ను మూడు కిలోమీటర్లకు ఎస్టిమేట్ వేస్తే 500 పనిదినాలు వస్తాయి. పెద్ద గ్రామాల్లో రోజుకు 800 మందికిపైగా కూలీలు పనికి వస్తుండడంతో అవి రెండు రోజులకు సరిపోవు. కూలీలకు రోజుకు రూ.300 చెల్లించాలని నిర్దేశించినప్పటికీ దాదాపు రూ. 215 వరకు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి పని దినాలు కల్పించడం కష్టంగా మారిందన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఫాంపాండ్స్, చేపల చెరువుల పనులు చేపట్టాలని సూచిస్తున్నప్పటికీ చిన్న కమతాలు కావడంతో రైతులు ముందుకు రావడం లేదు. ఫాంపాండ్ 12 మీటర్లకు తక్కువ ఉండొద్దని నిర్దేశించడంతో దాదాపు ఐదు గుంటల భూమిని నీటికోసం వదులుతారా అన్న సందేహాలున్నాయి. శాయంపేట మండలంలో 10 వేల మంది జాబ్ కార్డులున్నవారు ఉన్నారని, వీరిలో ఆరు వేల మందికి పైగా పనుల్లోకి వస్తున్నారని, మొత్తం రెండున్నర లక్షల పని దినాలకు ప్రణాళిక తయారు చేయాల్సి ఉందని ఏపీవో తెలిపారు. నవంబర్ 28 వరకు ప్రణాళికలను పూర్తి చేసి అధికారులకు పంపిస్తామని చెప్పారు.

**గ్రామ సభల్లో తీర్మానం..**

గ్రామసభ తీర్మానంతో ఎస్టిమేట్ తయారు చేసి పనులు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. దీంతోపాటు హార్టికల్చర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నారు. మామిడి, జామ, సపోట, సీతాఫలం తోటలకు మూడేళ్ల వరకు నిర్వహణ ఖర్చులు ఇవ్వాలని నిర్ణయించారు. ఐదెకరాలకు ఖర్చు కింద చెట్టుకు రూ. 15 ఇస్తారు. తోటలను బట్టి ఎస్టిమేట్ వేస్తున్నారు. ఇక నుంచి ఒక్కో రైతు రెండు రకాల తోటలు వేసుకున్నా డబ్బులిచ్చేలా ఆదేశించారు. తోటల పెంపకంలో జాబ్ కార్డు ఉన్న రైతులకు ప్రోత్సాహం ఇస్తారు. గతంకంటే టార్గెట్‌ను పెంచి తద్వారా కూలీలకు పనులు కల్పించేలా నిర్దేశించారు. అయితే పత్తి, వరి తదితర పంటలకే రైతులు ప్రాధాన్యత ఇస్తుండటంతో కూలీలకు పనుల కల్పన ఎలా? అని అధికారులు తర్జనభర్జన పడుతున్నారు.

## నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగ

# అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ సాఫ్ట్ స్కిల్స్ బేసిక్ కంప్యూటర్ పై రెండు నెలల పాటు ఇవ్వనున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు, సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహ జన్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలను కునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతా యని, యువత ఖాళీగా ఉండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవో ఎస్, సంస్థ సహకారంతో రెండు నెలల ఉచిత వసతి భోజనం సదుపాయంతో సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 25 మందికి ఈ రోజు శిక్షణ ప్రారంభించడం జరిగిందని, రెండు నెలల పాటు ఇవ్వనున్న శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ అనంతరం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా స్వతహాగా పెట్టుకునేవారికి రుణాల కోసం సంబంధిత బ్యాంకుల సహాయంతో అనుసంధానం చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, రూరల్ సి.ఐ మొగిలి, ఎన్జీవోఎస్ సంస్థ అధికారులు ఉన్నారు.

## ఏఈవోల సస్పెండ్

-మొదటిపేజీ తరువాయి

శంకరాజుపల్లిలో బీ రాజు, వెంకటాపురం(నూగూరు)-1 ఏఈవో శ్యాంకుమార్, వాజేడు మండలంలోని పెద్దగొల్లగూడెం ఏఈవో రాధికను సస్పెండ్ చేశారు.

**చిన్నచిన్న కారణాలతో సస్పెన్షన్**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీసీఎస్ (డిజిటల్ క్రాప్ సర్వే)ను ఎలాంటి సహాయకులు లేకుండా చేయాలని ఏఈవోలపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తున్నది. ఈ క్రమంలో రెండు నెలలుగా ఏఈవోల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేసి వినతిపత్రాలను అందించారు. ఇదేకాకుండా ఇటీవల హైదరాబాద్‌లో 2,500 మంది ఏఈవోలు ఆత్మీయ సమ్మేళనం పేరిట సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని డీసీఎస్ ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో చేసేది లేదని తీర్మానించుకున్నట్లు సమాచారం. ఇంటలిజెన్స్ వ్యవస్థ ద్వారా విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ పెద్దలు రాష్ట్రస్థాయిలో కొంతమందిపై చర్యలు తీసుకుంటే మిగతా వారు దారిలోకి వస్తారనే యోచనతో చిన్నచిన్న కారణాలు చూపి సస్పెండ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఏఈవోలు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏఈవోల సంఘంతో పాటు, ఇతర వ్యవసాయశాఖ అధికారులు సైతం ప్రభుత్వ కక్షపూరిత చర్యగా అభివర్ణిస్తున్నారు. రాష్ట్రంలో సస్పెండ్ చేసిన ఏఈవోల కారణం చూస్తే హాస్యాస్పదంగా ఉంది. చనిపోయిన రైతులకు రైతుబీమా ఇప్పించడంలో వీరు జాప్యం చేసినట్లుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే వీరిపై సూపర్‌వైజింగ్ అధికారులైన ఏవోలు, ఏడీఏలు, డీఏవోలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఏఈవోల సంఘం మండిపడుతున్నది. చిన్నస్థాయి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసేందుకే సర్కారు ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని విచారం వ్యక్తం చేస్తున్నారు.

## వసతులు ఫుల్.. స్టూడెంట్స్ నిల్ ..






-మొదటిపేజీ తరువాయి

కాని స్కూల్ లో ఒక్క స్టూడెంట్ కూడా లేరు. ఇక చేసేది ఏమి లేక ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసి, ఆఫీస్ రూమ్ లో పొద్దంతా కూర్చుని తిరిగి వెళుతున్నారు. ఈ స్కూల్ లో మూత్రశాలలు, మధ్యాహ్న భోజన వంట గది ఇలా ప్రతి ఒక్క ఏర్పాటు ఉంది. కాని విద్యార్థులు లేక ఇవన్ని నిరుపయోగంగా ఉన్నాయి. ఈ పాఠశాలకు సాంక్షన్ స్టాఫ్ ఆరుగురు, వర్కింగ్ స్టాఫ్ నలుగురు టీచర్లు ఉండగా ఇద్దరు డెప్యూటేషన్ పై వెళ్లగా ఇద్దరు ఇదే స్కూల్ లో ఉన్నారు. మండల విద్యా శాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ వివరణ కోరగా.. గ్రామంలో విద్యార్థుల సంఖ్య చాల తక్కువగా ఉంది. నేషనల్ హై వే దాటించి స్కూల్ కి పిల్లలను పంపించేందుకు కొందరు పేరెంట్స్ భయపడుతున్నారు. త్వరలో పిల్లలకు దగ్గరగా రోడ్డుకు అవతలివైపు ఏదైనా బిల్డింగ్ లో స్కూల్ షిఫ్ట్ చేసి, స్కూల్ రన్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇద్దరు టీచర్లను విలేజ్ లోని స్టూడెంట్స్ డేటా కలెక్ట్ చేయాలని చెప్పినట్లు తెలిపారు. ఒకరిద్దరు స్టూడెంట్స్ తో త్వరలోనే స్కూల్ రన్ చేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## మృతుడికుటుంబానికిఅండగాఉంటాం



**టేకుమట్లఅక్టోబర్22 ప్రజాజ్యోతిన్యూస్ :**
మండలంలోని వెల్లంపల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న సోల్లేటి రాములు గతపది రోజుల క్రితం రాఘవ రెడ్డి పేట చలివాగులో ప్రమాదవశాత్తు చనిపోయినారు. వారి చిత్రపటానికి పూమాల వేసి నివాళలు అర్పించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, ఏలాంటి ఆపద వచ్చిన ముందుంటాని ఆర్థిక సహాయం అయిదు వేల రూపాయలు అందజేసిన వేలంపల్లి మాజీ ఎంపీటీసీ, ఎంపిటిసిల పోరం మండల మాజీ అధ్యక్షుడు సంగిరవి, మాజీసర్పంచ్ మిట్టపల్లి వనమ్మ చంద్రయ్య. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఓరుగంటి సుధాకర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ బొజ్జపల్లి శంకర్, వాసాల రవీందర్, దార రాజేశం, శంకరయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతులకుటుంబాలనుపరామర్శించిన మాజీఎంపీపీరెడ్డిమల్లారెడ్డి



**టేకుమట్లఅక్టోబర్22 ప్రజాజ్యోతిన్యూస్ :**
మండలంలోని ఆశిరెడ్డి పల్లి గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు ఇచ్చంతుల రాజ్ కుమార్ తండ్రి ఇచ్చంతుల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా, అలాగే రామకృష్ణాపూర్(వి) గ్రామంలో మాజీ కారోబార్ అల్లకొండ రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి.వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి. తిరుపతి మండల ముఖ్య నాయకులు ఆది రఘు, నేరెళ్ళ శ్రీనివాస్, మారం లింగారెడ్డి, అచ్చే లచ్చయ్య, అచ్చే కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సహస్ర చండీయాగం

**వరంగల్ సిటీ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**



నగరంలోని రామన్నపేట పరిధి పోతనగర్ మణిద్వీప గార్డెన్ లో సహస్ర చండీ యాగం ఘనంగా నిర్వహిస్తున్నారు. అడిగ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ పర్యవేక్షణలో వైభవంగా అక్టోబర్ 21 నుంచి 25 వరకు ఐదు రోజులపాటు సహస్ర చండీయాగం లోకకళ్యాణార్థనమై ఘనంగా నిర్వహిస్తున్నారు. సుమారు 70 మంది కర్ణాటక నుంచి వచ్చిన ఋత్విజకుల వేద మంత్రోచ్చరణల మధ్య యాగం నిర్వహించడం జరుగుతుంది. ఈ యజ్ఞంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొని లలిత సహస్ర పారాయణం చేశారు. భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో చింతాకుల సునీల్, అనిల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీని కలిసిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ

**వరంగల్ సిటీ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :**
అక్టోబర్ 30 తేదీన దీపావళి నరక చతుర్దశి సందర్భంగా ఉర్సు గుట్ట కుడా మైదానంలో జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ను నరకాసుర ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం ఏసీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కన్వీనర్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఉత్సవాలలో సుమారు 20వేలకు పైగా ప్రజలు, జిల్లా ముఖ్య ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు పాల్గొనుచున్నందున భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఏసిపి నందిరాం నాయక్ మాట్లాడుతూ ఉత్సవాలలో పాల్గొనే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ భారికేడ్ల ను ఏర్పాటు చేయాలని ఉత్సవ కమిటీకి సూచించారు. కార్యక్రమంలో కమిటీ సహాయ కార్యదర్శి ఆవునూరి



రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ దూడే కొమురెల్లి, అన్న కుమార స్వామి, మరుపల్ల శివ, కొమ్ము రాజు, మంద పవన్ లు వున్నారు.

# నకిలీ తుపాకి తో బెదిరించిన మాజి నక్సలైట్ ..





- **బంధించి పోలీసులకు పట్టించిన స్థానికులు..**
- **నిందితుడిపై ఇప్పటికి 15 కేసులు**

**దామెర, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):**
నకిలి తుపాకి (ఎయిర్ గన్) తో బెదిరింపులకు పాల్పడుతున్న మాజి నక్సలైట్ ను గ్రామస్తులు బంధించి పోలీసులకు అప్పగించారు. లొంగి పోయిన ప్రజా ప్రతిఘటన సానుభూతి పరుడు ఎయిర్ గన్ తో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వర్లు వ్యాపారస్తులను టార్గెట్ చేస్తూ, నకిలీ తుపాకీతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు. సోమవారం రాత్రి హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామంలో కందికొండ సంపత్ కిరాణం షాపు వద్దకు వచ్చి సిగరెట్టు కావాలని అడిగాడు. ఆ తరువాత నకిలి తుపాకి తో బెదిరించి డబ్బులు డిమాండ్ చేశాడు. అప్పుడు సంపత్ నా వద్ద డబ్బులు లేవు అన్నాడు. అతన్ని బెదిరించి గళ్ళ పెట్టెలో నుండి 2వేల రూపాయలు తీసుకొని ఎవ్వరికైనా చెపితే చంపేస్తా అని బెదిరిస్తూ వెళుతున్న క్రమంలో సంపత్ అతన్ని గట్టిగ పట్టుకొని కేకలు వేయటంతో చుట్టు పక్కల వారు వచ్చి ఎయిర్ గన్ లాక్కొని బంధించి, 100 డయల్ చేసి దామెర పోలీసులకు అప్పగించారు. షాప్ యజమాని సంపత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ.. గతంలో వెంకటేశ్వర్లు పై 15 కేసులు ఉన్నట్లు తెలిపారు. 2007 సంవత్సరంలో ఖమ్మం ఎస్పీ ముందు లొంగి పోయినాడు. అప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో అనేక చోట్ల బెదిరింపులకు పాల్పడుతు వచ్చాడు. ఏ పని చేసిన సరైన ఆదాయం రాక పోవటంతో నకిలీ తుపాకీతో బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నాడు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపనున్నట్లు ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, ఎస్సై కొంక అశోక్, దామెర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొప్పుసూరు గ్రామంలో వైద్య శిబిరం

**వాజేడు, ప్రజాజ్యోతి :**
మండలంలోని జగన్నాధపురం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోగల మొరుమూరు గ్రామపంచాయతీలోని కొప్పుసూరు గ్రామంలో ఎన్ సిడి స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా మాత, శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ యోహిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి బాలింతలను, గర్భావతులను, 30 సంవత్సరాలు పైబడిన వారికి మధుమేహం, రక్తపోటు, క్షయ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ యోహిత మాట్లాడుతూ క్షయ, మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా మందులు వాడాలని, ఆశా కార్యకర్తల ద్వారా ఈవ్యాధిగ్రస్తులకు ప్రతి నెల మందులు అందజేయడం జరుగుతుందని, జలుబు, దగ్గు ఉన్నవారు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మూడు రోజులుగా నిల్వ ఉన్న నీటిని పారబోయాలని ప్రజలకు తెలిపారు. గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలను ఒంటరిగా బయటకి పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే వాజేడు ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కొమరం మహేందర్, డాక్టర్ మధుకర్ లు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఆశా కార్యకర్తలకు సర్వే రికార్డులు, కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వెంకటరమణ, ఏఎన్ఎం రాజేశ్వరి, సత్య నాగవేణి, అనూష, ఛాయదేవి, శేఖర్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాకొమురభీం జయంతివేడుకలు

**-గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్**

**-రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**

**టేకుమట్లఅక్టోబర్22 ప్రజాజ్యోతిన్యూస్ :**

ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం రోజున జయశంకర్ (భూపాలపల్లి) జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన కొమురం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి కొమురం భీ అమరుడైన వీరుడన్నారు. గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. నిజాం నవాబు సాగించిన దోపిడ దౌర్జన్యాలను ఎదిరించి వీరోచితంగా పోరాడారని, ఆదివాసీల గురించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప గిరిజన నాయకుడిని తెలిపారు. జల్ –జంగిల్ –జమీన్ అనిని నదించి



ఆదివాసీ లహుక్కులు సమస్యలు పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన గిరిజనుల నాయకుడన్నారు . ఆదివాసీల గురించి కొమురం భీం చేసిన సేవలు మరువ లేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్య దర్శిమార పెల్లి కొంరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల గౌరవ అధ్యక్షుడు నేరేళ్ళ రామకృష్ణగౌడ్, మండల ఉపాధ్యక్షులు మాడుగుల వీరయ్య, మండల సహాయ కార్యదర్శి కనుమరుగుల కొంరయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన చేత కానీ దద్దమ్మలు కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**టేకుమట్లఅక్టోబర్22 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలంలో ఉన్న ప్రతి కుటుంబం రైతు కుటుంబం, ధర్నా లో రైతులు లేరు అనడం కాంగ్రెస్ పార్టీ నాయకుల తెలివి తక్కువ తనానికి నిదర్శనం. మండలంలో గడపగడపకు తిరిగి ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు చేస్తానని చెప్పి రెండు సార్లు ఓడిపోయాను అని చెప్పి సింపతీతో ఎమ్మెల్యేగా గెలిచిన గండ్ర సత్యనారాయణ రావు దాదాపు 300 రోజులు గడుస్తున్న అందులో సగం కూడా అమలు చేయక పోవడంనీ అసమర్ధ నాయకత్వం అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవి గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఒడిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో అనేక అభివృది సంక్షేమ కార్యక్రమాలు రైతులకు మిషన్ కాకతీయ కాలేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టు ద్వారా పంటకు సాగు నీరు మరియు పెట్టు బడి రైతుకు రైతు బంధు, నాణ్యమైన కరెంట్, రైతుభీమా, రైతు వేధికలు, ఎరువులు, విత్తనాలు అద్భుతమైన రోడ్లు, మండలాలు, జిల్లాలో పెద్ద ఆసుపత్రి, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్టు, కొత్త మెడికల్ కళాశాలలు, ఏర్పాటు వంటి అనేక సంచల నాత్మక పథకాలు బిఆర్ ఎస్ పార్టీ అములు చేసిందన్నారు. మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నాయకులను గాని విమర్శిస్తే ఖాభర్ధార్.... ప్రజలకు ఇచ్చిన హామీలునెరవేర్చే వరకుకాంగ్రెస్ పార్టీ నాయకులనుచీల్చి చెందాడుతాం.. ప్రభుత్వం వచ్చి10 నెలలు దాటినా ఇంకా పూర్తిస్థాయిలో రుణ మాఫీకాలేదు. ఇప్పటి వరకు పెన్షన్ పెంచలేదు, మహిళలకు 2500 ఇవ్వలేదు, తులం బంగారం ఊసే లేదు, ఇప్పటివరకూ ఒక్క కొత్తపెన్షన్ మంజూరు చేయలేదు. రైతులకు పెట్టుబడి సాయంలేదు ఇలాంట చేతకాని ప్రభుత్వంలో ఉండడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిగ్గుండాలి.. వానా కాలంలో ఇవ్వాల్సిన రైతు బందు రైతులకు ఇప్పటివరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటు. రైతులకు రైతుబందుకాదురైతు భరోసాపేరుతోఎకరాకు 15000ఇస్తామని పొజులుకొట్టిరైతులకు ఎగనామంపెట్టడం కాంగ్రెస్ పార్టీకిమాత్రమే సాధ్యమైంది..కాంగ్రెస్ పార్టీలోమంత్రి ఒకమాట మాట్లాడితే, ముఖ్యమంత్రి ఒక మాట



మాట్లాడుతారు. వ్యవసాయశాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు ఈ యాసంగిలో రైతు భరోసా ఇస్తాం అనడం ఆయన మాటలను కాంగ్రెస్ పార్టీ నేతలే వక్రీకరించడం మీ అవగాహన రాహిత్యానికి పరాకాష్ట.. .రైతులకు 9డిసెంబర్ 2023 రోజున ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ మళ్ళీ ఆగస్టు15 లోపు తప్పకుండా రుణమాఫీ చేస్తా అని సన్నాయి నొక్కులు నొక్కుతూ మీమ్మల్ని ప్రజలు నమ్మరని తెలిసి ప్రతి దేవుడి పై ఒట్టువేసి ఇప్పటివరకు రాష్ట్రంలో ఇంకా సగం మంది రైతులకు రుణమాఫీ ఇవ్వకుండా మాట తప్పిన నీతి మాలిన ముఖ్య మంత్రికి సిగ్గుండాలి.మీరు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు మొత్తం నెరవేర్చే వరకు ప్రజల తరుపునపోరాటంచేసి కాంగ్రెస్ పార్టీ నాయకులను చీల్చి చేండాడు తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీరెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పోతన వేన ఐలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపిటిసిలు, ఆది సునీతరఘు, పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, మారం లింగరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటేశ్వర్, కార్మిక మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ ,మాజీ సర్పంచులు, ఉద్దామారిమహేష్, నేరెళ్లశ్రీనివాస్ గౌడ్, బిల్లకంటి ఉమేందర్రావు,కందుల దేవేందర్,పున్నం చంద్రయ్య, మాజీఉప సర్పంచ్ నిమ్మల స్వామి, ధాసరాపు శ్రీనివాస్, బచ్చల రమేష్,కొండ్రాఓదెలు, ప్రభాకర్ రావు, గట్టు శీను, గువ్వాడిశివ, అబ్బేంగులపోషలు, నిమ్మలతిరుపతి, నేరెళ్ల శంకర్, నేరెళ్లసునీల్, మహ్మద్ అక్రమ్ చెరుకారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పశువుల డాక్టరుగా భరత్ బాబు

**మహాముత్తారం,అక్టోబర్ 22. ప్రజాజ్యోతి :**

మండల పశువుల డాక్టరుగా డాక్టర్ భరత్ బాబు సోమవారం భాద్యతలు చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పశువులకు సకాలంలో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.



# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**



**బచ్చన్నపేట,అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు.మంగళవారం బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో ఐకేపీ,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను ఏపీఎం నాగేశ్వర్ తో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాతలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాను,కాంగ్రెస్ కాంగ్రెస్ మహిళా జిల్లా నాయకులు పిన్నింటి. కావ్యా బాపురెడ్డి ,నాయకులు ఎండీ మసూద్,అజాం, విజయలక్ష్మి, సీఏ నూనెముంతల.మంగ, ఊర్మిళ,బుర్ర.బాలమణి,అల్వాల ఎల్లయ్య, మల్లారెడ్డి,నిమ్మ కర్ణాకర్, పిన్నింటి. నారాయణరెడ్డి, పిన్నింటి కనకసేనారెడ్డి, మల్గ సిద్ధులు,అచ్చిన ఐలయ్య,బాబు గౌడ్,మంత్రి అయిలుమల్లయ్య ,కొత్త రాజమల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణదారులు ప్రమాణాలు పాటించాలి

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**- ఆక్యుపెన్సి భవన అనుమతుల మంజూరు కోసం క్షేత్రస్థాయి పరిశీలనలు**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**

భవన నిర్మాణాల కోసం నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్ లు, భవన నిర్మాణాల అనుమతుల కోసం పలువురు దరఖాస్తు చేసిన నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ మంగళవారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని ఎల్బీనగర్, దేశాయిపేట, ఎక్సైజ్ కాలనీ, వడ్డేపల్లి, మడికొండ ప్రాంతాల్లో నిర్మిత ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి నిర్మాణాల కోసం నమోదు చేసిన కొలతల వివరాలు క్షేత్ర స్థాయిలో కొలతలు వేసి నిర్ధారణ జరిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సరియైన ధృవ పత్రాలు, నమోదు చేసిన కొలతలు క్షేత్ర స్థాయిలో సరిపోలితేనే అనుమతులు జారీ చేస్తామని అన్నారు. లేనిచో అట్టి దరఖాస్తులను తిరస్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఏసిపి ఎర్షాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి







**మహాముత్తారం,అక్టోబర్ 22. ప్రజాజ్యోతి :**

మండలంలోని స్తంభంపల్లి (పిపి) గ్రామనికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు సుడిది రంజిత్, సుడిది ప్రవీణ్, బర్రెలు కాస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల అవసరం నిమిత్తము బైక్ పై ములుగుపల్లి వద్ద బైక్ యాక్సిడెంట్ కావడంతో తలకు మరియు కాళ్లు చేతులకు తీవ్రమేనా దెబ్బలు తగిలాయి.వెంటనే హస్పటల్ కు తీసుకెళ్లాగా డాక్టర్లు తలకు స్కానింగ్ చెయ్యగా తలలో రక్తం గడ్డ కట్టిందని వెంటనే ఆపరేషన్ చేయాలని ఆపరేషన్ కు చాలా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న వారి నిరుపేద తల్లిదండ్రులు వారి ఇద్దరి కుమారులకు ప్రాణ బిక్ష పెట్టమని దాతల సహకారం కోరారు.విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 10,000 (పదివేల) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతికి కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణ కళాశాల విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరపాలి

**- యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**

**మరిపెడ,అక్టోబర్22(ప్రజాజ్యోతి) :**

నారాయణ బాచుపల్లి క్యాంపస్ లోని దిశ అనే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థినీ ఉరేసుకొని చనిపోయిందని దీనిపై సమగ్ర విచారణ జరిపి నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థుల మృతి పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ పత్రిక ప్రకట ద్వారా తెలిపారు. అనంతర ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను యజమాన్యాలు ఫీజుల కోసం ర్యాంకుల కోసం మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వలనే విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్లనే కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడమే కాక తల్లిదండ్రుల చావులకు కూడా విద్యాసంస్థలు కారణమవుతుందని తెలిపారు.అలాగే యజమాన్యాలు విద్యార్థులు చనిపోతే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా హాస్పటల్ కు తరలించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు ఉమా, నిహారిక, స్వప్న,సంధ్య, కావ్య, ప్రియాంక,సన్నీ,చరణ్ ప్రణయ్,నరేష్,సుధీర్ కుమార్,పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది





**- రాబోయే రోజుల్లో ములుగు జిల్లాకు మరిన్ని నామినేటెడ్ పోస్టులు వస్తాయి**

**- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క)హాజరై నూతన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన బానోత్ రవి చందర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా బానోత్ రవి చందర్ బానోత్ రవిచందర్ అంటూ.. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ములుగు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జెండా మోసిన ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాది అని,ప్రతి ఒక్క నాయకుడు ప్రజల్లో ఉండాలని,ప్రజలకు మన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మీపై,తనపై ఉందన్నారు.దీపావళిలోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి శ్రీకారం చుట్ట బోతున్నాం. ఇందిరమ్మ కమిటీలో ఉన్న వారు అర్హులను గుర్తించాలని,రాబోయే రోజుల్లో రాష్ట్ర కార్పొరేషన్ పదవులతో పాటు డైరెక్టర్ పదవులు,ములుగు మార్కెట్ కమిటీతో పాటు ఏటూరునాగారం కొత్త మార్కెట్ కమిటీ పదవులు వస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తించి పదవులు ఇస్తుంది పదవులు అలంకారం కాదు మన బాధ్యతను మరింత పెంచుతుంది ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ఉంటే పదవులు వాటంతట అవే వస్తాయని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండీ రియాజ్,శాప్ చైర్మన్ శివ సేన రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,ఎన్నికల ఇంచార్జి కుచన రవళిరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, బ్లాక్,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**తొర్రూరు , అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి ) :**

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల నందు నీ పర్మనెంట్ చేసి అర్హులైన వారందరిని ప్రమోషన్లు ఇచ్చే విధంగా మున్సిపల్ కార్మికులు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయలు నిర్ణయించాలని చనిపోయిన వ్యక్తి ప్లేసులో వాళ్ల భార్యకు గాని కొడుకులకు గాని కూతుర్లకు గాని అదే ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో జారీ చేయాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్



ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్లకు ఆదేశించాలని తెలిపినారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న సిడిఎమ్ఏ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్ కు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సాంబయ్య, యాకన్న, వెంకట్రాం నరసయ్య,సోమన్న,శంకర్, వెంకన్న,రాజశేఖర్, శ్యామ్ బిక్షపతి, నరసమ్మ, చంద్రమ్మ, సుగుణమ్మ,రాములమ్మ, నాగలక్ష్మి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎవీఆర్ పౌండేషన్"...ఆధ్వర్యంలో విజీఎస్ గైడ్స్ అందజేత..!

**సంగెం,(ప్రజాజ్యోతి):**

జీవితంలో ఉన్నత స్థానాలను చేరడానికి పదవ తరగతి తొలి మెట్టు అని,విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళిక పరంగా చదివితే ప్రైవేట్ పాఠశాలలకి దీటుగా 10/10 జిపిఏ సాధించవచ్చునని,ఎవీఆర్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలు చేయనున్నట్లు ఎవీఆర్ పౌండేషన్ వ్యవస్థాపకులు సోమిడీ అంజన్ రావు-రమాదెవి అన్నారు.మంగళవారం రోజున తీగరాజుపల్లె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఎవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సోమిడి రమాదేవి-అంజన్ రావు పదవ తరగతిలోని మొత్తం 12మంది విద్యార్థులకు రూ.25,000/-విలువ చేసే విజిఎస్ గైడ్స్ సబ్జెక్ట్స్ వారిగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలా పాఠశాల ఉపాధ్యాయ బృందం,సొలగుడి ప్రమోద్,రంగరాజు అశోక్,ఐత కుమార్,హంస అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భారతీ విద్యా పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్**

**మరిపెడ,అక్టోబర్22(((ప్రజాజ్యోతి) మహబూబాబాద్ జిల్లా :**

మరిపెడ మండలం లో ఆనేపురం ఎక్స్ రోడ్ మీద నిబంధనలకు విరుద్ధంగా భారతీ విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాల కనీస వసతులు లేకుండా 850 మందికి విద్యార్థులు తో పాఠశాలను నిర్వహిస్తూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు సరియైన తరగతి గదులు ఫిట్నెస్ లేని బస్సులను అధిక మంది విద్యార్థులని తరలిస్తూ విద్యార్థుల యొక్క జీవితాలతో చలగాటమాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలను నిర్వహించకుండా అధిక ఫీజులను వసూలు చేస్తూ గ్రామాలలో పాఠశాలల ఏజెంట్లను పెట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి పంపి స్కూల్ ఫీజులను వసూలు చేస్తూ మానసిక వేదనకు తల్లిదండ్రులను గురి చేస్తూ అర్హత లేనటువంటి ఉపాధ్యాయులని నియమించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతూ పాఠశాలలో ఇరుకు గదులు కనీసం పదిమంది విద్యార్థులు కూడా కూర్చోలేని తరగతి గదులను నిర్మించి అందులో 40 నుంచి 50 మందిని ఒక్కొక్క తరగతులు కూర్చోబెడుతూ విద్యార్థులను అసౌకర్యానికి గురిచేస్తూ



అమ్మాయిలకు సరియైన టాయిలెట్ స్ సౌకర్యాలు లేక ఆరుబయట మూత్ర విసర్జనకు వెళుతున్నారు పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాలను తక్షణమే గుర్తింపు రద్దు చేయాలని డి ఈ ఓ కి వినత పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాలు ఏ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థులు సంఘ నాయకులు సాయి,మధు,నందు తదితరులు పాల్గొన్నారు.

# వసతులు ఫుల్.. స్టూడెంట్స్ నిల్ ..

**- ఇద్దరు టీచర్లకు.. ఒక్క స్టూడెంట్ కూడా లేదు**

**- అటెండెన్స్ కోసమే వస్తున్న టీచర్లు**

**దామెర, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):**

పాఠశాలలో కావలసిన వసతులు అన్ని ఉన్నాయి. కాని పాఠాలు చెపుదామంటే స్టూడెంట్స్ లేరు. ఇక పొద్దంతా చేసేదేమి లేక ఉపాధ్యాయులు ఆఫీస్ రూమ్ లో కూర్చుండి పోతున్నారు. కొన్ని స్కూల్స్ లో కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉంటారు. మూత్రశాలలు లేవని, మధ్యాహ్న భోజనాలు వండటానికి వంట గది లేదు అనే అనేక ఇబ్బందులు కనిపిస్తూ ఉంటాయి. ఇక్కడ అందుకు విరుద్ధం. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థులు లేక పాఠశాల వెళ వెళ బోతుంది. హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని పాఠశాలలో ఇద్దరు టీచర్లు ఉన్నారు. కాని స్కూల్ లో ఒక్క స్టూడెంట్ కూడా లేరు. ఇక చేసేది ఏమి లేక ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసి, ఆఫీస్ రూమ్ లో పొద్దంతా కూర్చుని తిరిగి వెళు తున్నారు. ఈ స్కూల్ లో మూత్రశాలలు, మధ్యాహ్న భోజన వంట గది ఇలా ప్రతి ఒక్క ఏర్పాటు ఉంది. కాని విద్యార్థులు లేక ఇవన్ని నిరుపయోగంగా ఉన్నాయి. ఈ పాఠశాలకు సాంక్షన్ స్టాఫ్ ఆరుగురు, వర్కింగ్ స్టాఫ్ నలుగురు టీచర్లు ఉండగా ఇద్దరు డెప్యూటేషన్ పై వెళ్లగా ఇద్దరు ఇదే స్కూల్ లో ఉన్నారు. మండల విద్యా శాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ వివరణ కోరగా.. గ్రామంలో విద్యార్థుల సంఖ్య చాల తక్కువగా ఉంది. నేషనల్ హై వే దాటించి స్కూల్ కి పిల్లలను







పంపించేందుకు కొందరు పేరెంట్స్ భయపడుతున్నారు. త్వరలో పిల్లలకు దగ్గరగా రోడ్డుకు అవతలివైపు ఏదైనా బిల్డింగ్ లో స్కూల్ షిఫ్ట్ చేసి, స్కూల్ రన్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇద్దరు టీచర్లను విలేజ్ లోని స్టూడెంట్స్ డేటా కలెక్ట్ చేయాలని చెప్పినట్లు తెలిపారు. ఒకరిద్దరు స్టూడెంట్స్ తో త్వరలోనే స్కూల్ రన్ చేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# ఎస్సీవర్గీకరణ వ్యతిరేకిస్తూమాలల మహాపాదయాత్ర

**టేకుమట్లఅక్టోబర్22 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాలమండల అధ్యక్షులు కొండ్ర ఓదెలు ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రం ఆవిష్కరించగా ఈ కార్యక్రమానికి జాతీయ మాలమానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రభాకర్ హాజరైనారు. వారు మాట్లాడుతు ఈనెల 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుండి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాలమానడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రభాకర్ పిలుపునిచ్చారు. వర్గీకరణ ఎస్సీలను విడదీయడం అగ్రవర్ణాల కుట్ర అని ఆరోపించారు. సుప్రీం కోర్టు తీర్పు సరైనది కాదని పురాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు మహా పాదయాత్ర లో మాలలసత్తా ఏంటో చూపించాలని ఆర్టికల్ 341 సవరించకుండా వర్గీకరణ చేయడం సరికాదని పార్లమెంటులో ఆమోదించకుండ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని ప్రభాకర్ హెచ్చరించారు.ఈనెల 25న భద్రాచలం నుండి హైదరాబాదుకు 1000కిలో మీటర్ల వరకు పాదయాత్ర 35 నియోజకవర్గాలను కలుపు కొని 38రోజులు హైదరాబాద్ డిసెంబర్ ఒకటో తారీ ఖున చేరుకుంటుందని అదేరోజు హైదరాబాదులో భారీ



బహిరంగ సభనిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలం నుండి అధిక సంఖ్యలో మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ, మాజీ ఎంపిటిసి గంధం సారయ్య. గంపల రాజీరు. గంపలచిన్న రాజయ్య. బందెల శ్రీను. బందెల శ్రావణ్. వరాల రమేష్. మేకల అశోక్. మేకల తిరుపతి. బందెలరవి. జంగమధుకర్. బందెల నారాయణ. మేకల దేవేందర్. కొండ్ర రవీందర్ డీలర్. దితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ!



**గార్ల, అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) :**

గార్ల మండల కేంద్రం లో ఉన్న ఎరువుల దుకాణాలలో జిల్లా వ్యవసాయాధికారి యం.విజయ నిర్మల తనిఖీ చేశారు. ఎరువుల వ్యాపారులు నిబంధనలు పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రిజిస్టర్లు,బిల్లు బుక్స్,ఇన్వాయిస్లు, లైసెన్స్ మరియు ఓ ఫారం లు పరిశీలించి సరిగా మెయింటైన్ చేయకపోతే ఉపేక్షించబోమని హెచ్చరించారు... రైతులకు ఎరువుల అమ్మేటప్పుడు బిల్లు పై రైతు సంతకం ఉండాలని అనుమతి వున్న ఎరువులనే అమ్మాలని అనుమతి లేని వాటిని మరియు లైసెన్స్ లో ఓ ఫారం పొందుపరచి లేని ఎరువులను అమ్మితే శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని షాప్ లో స్టాక్ బోర్డు రైతులకు కనబడే విధంగా అమర్చాలని తెలియజేసారు... గడువు దాటిన ఎరువులు మరియు పురుగు మందులు అమ్మకం జరిపినట్లు పిర్యాదు వస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఎట్టి పరిస్థితి లో ఉపేక్షించబోమని అన్నారు. రైతులకు ఆధార్ కార్డు ద్వారా ఈపాస్ మెషిన్ నుంచే ఎరువులు అమ్మాలని తనిఖీ కి వచ్చినప్పుడు ఈపాస్ మెషిన్ లో వున్న స్టాక్స్ గోడౌన్ స్టాక్స్ రిజిస్టర్ లో వున్న స్టాక్స్ తో సరిపోవాలని సూచించారు. ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి రామారావు పాల్గొన్నారు.

## మృతునికుటుంబాన్నిపరామర్శించినబిజెపిరాష్ట్రకార్యవర్గ సభ్యులు



**టేకుమట్లఅక్టోబర్22 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సొల్లేటి రాములు చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి.వారి వెంట మండల బిజెపి జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, దుసా శివకుమార్, రాజయ్య కూరరగోత్తమ్ రెడ్డి, కాసర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఐ టెన్షన్ విద్యుత్ వైరు తెగి పడి కాడి ఎద్దు మృతి

**భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :**

ఐ టెన్షన్ విద్యుత్ వైర్ తెగిపడి కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ కి చెందిన వేల్పుల రవీందర్ రైతుకు చెందిన కాడి యొద్దను ములుకనూర్ శివారు లోని తన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం సాయంత్రం కట్టేశాడు . మంగళవారం తెల్లవారుజామున సదరు రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్ళగా కాడి ఎద్దు చనిపోయి ఉన్నట్లు గుర్తించాడు. రాత్రి సమయంలో హై టెన్షన్ వైరు తెగి ఎద్దు పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపారు. పక్కనే ఉన్న మరో ఎద్దు కు ప్రమాదం తప్పింది .

## డంపింగ్ యార్డు అక్కడ.. చెత్త ఇక్కడ..



**దామెర, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):**

గ్రామంలో ఇంటింటికి వెళ్లి సేకరించిన చెత్త డంపింగ్ యార్డులో వేయడానికి ఇబ్బంది పడుతున్నారు. డంపింగ్ యార్డు అక్కడే ఉన్నప్పటికీ చెత్త మాత్రం ఇక్కడే వేస్తామన్నట్టు వ్యవహరిస్తున్నారు. దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో సేకరించిన చెత్త ఊరి బయటి నిర్మించిన డంపింగ్ యార్డు వరకు తీసుకు వచ్చి.. పక్కనే ఉన్న ఓపెన్ ప్లేస్ లో వేస్తున్నారు. గ్రామంలో సేకరించిన చెత్త యార్డుకు పక్కనే డంప్ చేస్తున్నారు. దీంతో చెత్త చెల్లా చెదురుగా అవుతూ.. దుర్గంధం వస్తుంది. డంపింగ్ యార్డులో పార్టీలు చేసుకునే అడ్డాగా మారిందంటూ గ్రామస్తులు చెపుతున్నారు. అధికారులు నిత్యం వెళ్లే దారిలో ఉన్నప్పటికి చూసి చూడనట్టు వ్యవహరిస్తూ, పట్టించుకోవటం లేదని గ్రామస్తులు చెపుతున్నారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక పోవటం, పంచాయితి కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైన గ్రామాల్లో పనులపై ప్రత్యేక అధికారులు చొరవ చూపి పనులు సక్రమంగా కొనసాగేలా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :**

మృతురాలి కుటుంబాన్ని మండల అంబేద్కర్ సంఘం నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంగళవారం మండలంలోని వంగర గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అంబాల సువర్ణ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం, నాయకులు చెప్పాల ప్రకాష్, కండే సుధాకర్. వంగర గ్రామానికి చెందిన అంబాల సువర్ణ కొన్ని సంవత్సరాలుగా, అనారోగ్యానికి గురై ఆమె యొక్క కుడి చేయి పనిచేయకుండా పోయింది.. ఆనాటి నుండి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆ కుటుంబం చాలా నిరుపేద కుటుంబం భూమి కౌలుకు చేస్తూ ముగ్గురు పిల్లల్ని చదివించుకుంటూ జీవనం కొనసాగించిన కుటుంబం. వారికి సంబంధించిన ముగ్గురు కుమారులు .ఆ కుటుంబానికి తల్లి మృతితో తీరని లోటు అని అన్నారు.ఇట్టి కుటుంబాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.వారి కుమారులకు మనోధైర్యాన్ని ఇచ్చి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,, మరణించిన అంబాల సువర్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,, జిల్లా ఉపాధ్యక్షులు అంబాల కుమారస్వామి,,, సీనియర్ అంబేద్కర్ నాయకులు మాడుగుల సంపత్ కుమార్,, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న మండల పరిధిలోని యువకులు







**భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి :**

పోలీసులు నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా మండల యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండ లోని శ్రీ రాజేశ్వరి గార్డెన్ లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ , కాజిపెట్ , మడికొండ, కమలాపూర్, హసన్పర్తి, ఎల్కతుర్తి ,ముల్కనూర్ ,వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహంగా పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్టీ డ్రింక్స్ అందజేశారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపి తిరుమల్ , ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ,ముల్కనూర్ సబ్ఇన్స్పెక్టర్ సాయి బాబు, వంగర ఎస్సై దివ్య పిలుపు మేరకు రక్తదాన శిబిరం లో పాల్గొన్న ధర్మారం యూత్ నాయకులు, వంగర యూత్ నాయకులు పాల్గొన్నారు. మారుపాక రవికుమార్, పప్పు అఖిల్ , రెడ్డి సంతోష్ , కొయ్యాడ శివాకిరణ్ ,ఏనుట్ల సందీప్, పిట్టల అశోక్., కొయ్యడ అంజన్న ,పప్పు అనిల్, కొయ్యడ మహేష్, ఏనుగుల రంజిత్ , తదితరులు పాల్గొన్నారు

# కెనాల్ కాల్వను పూడ్చారని ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు







**– ఆ నలుగురు చేసిన పనికి ఐకెపి సెంటర్ల నిర్వహణకు స్థలం లేకుండా పోయింది గ్రామ ప్రజల ఆరోపణ**

**పర్వతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ ప్రజలు కొందరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా వాణి కార్యక్రమంలో పర్వతగిరి రిజర్వాయర్ నుండి కల్లెడ ఊర చెరువుకు వెళ్ళే కెనాల్ కాల్వ, కల్లెడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 41,40,38, భూమిలో కెనాల్ కాల్వను పూడ్చి వేసి రియల్ ఎస్టేట్ చేసి ప్లాట్స్ అమ్ముకున్నారని గత నెల బారి వర్షాల వల్ల యస్సి, బిసీ కాలనీల ఇండ్లకు వరద నీరు చెరి తీవ్ర ఇబ్బందులు పడటం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగళవారం రోజు కల్లెడ గ్రామస్తులు కొంతమంది ఏకమై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ కాలనీ మునుగలేదు, బీసీ కాలనీ మునగ లేదు అన్నారు. లేనిపోని మాటలు చెప్పి గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచే స్తున్నారన్నారు. ఆర్డీఎఫ్ సంస్థను స్థాపించి, 29 సంవత్సరాలుగా దాని అభివృద్ధికి ప్రధానంగా పోషించారు. ఆర్డీఎఫ్ ఐదు గ్రామాలలో ఆరు విద్యా సంస్థలను స్థాపించి, సుమారు 4,000 అణగారిన విద్యార్థులకు విద్యా అవకాశాలను కల్పిస్తోంది. అలాగే ఒంటరి తల్లిదండ్రులు, దివ్యాంగులు, మద్యపాన దురవస్థలో ఉన్న కుటుంబాల పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తారు. గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడానికి ఇంత రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న పెద్ద మనుషుల పై ఇలాంటి ఆరోపణ చేయడం సమంజసం కాదన్నారు. ఆ కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు సరైనది కాదని మేము అంటున్నాము, ఒకవేళ మీరు నిరూపిస్తే రేపు ఉదయం గ్రామంలో ని అంబేద్కర్ సెంటర్ వద్దకు చర్చకు రావాలని గ్రామస్తులు సవాల్ చేశారు. గ్రామ రైతు దొమ్మటి సమ్మయ్య మాట్లాడుతూ దీనివల్ల కల్లెడ గ్రామంలో పట్టా రైతులకు ప్రజలకు గ్రామంలో మంచి పనులు చేసేటటువంటి మహానుభావునికి చాలా బాధకలిగింది. దీనితో ముందుకు వచ్చి మంచి పనులు చేయలేకపోతున్నాడు అన్నారు. చేతికొచ్చిన పంట వరి ధాన్యం ఐకెపి సెంటర్లలో పోదామంటే ప్రతి ఏటా ఎల్లమ్మ గుడిలో నిర్వహించే ఐకెపి సెంటర్లు వారు నిరాకరించారు. ఈ నలుగురు చేసిన పనికి రేపు ఐకెపి సెంటర్లు నిర్వహించడానికి స్థలం లేకుండా పోయి రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదొండ వెంకటయ్య, దాసరి లచ్చయ్య, నక్క కొమురయ్య, చిరుత విజయ్, సైదులు, మహిళలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో కల్లెడ గ్రామస్తుల ఫిర్యాదిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించాలి. ఆర్ ఎస్ పి డిమాండ్**

మండలంలోని కల్లెడ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం తేదీ.21/10/2024 రోజున ప్రజావాణి కార్యక్రమంలో పర్వతగిరి రిజర్వాయర్ నుండి కల్లెడ ఊర చెరువుకు వెళ్లే కల్లెడ కెనాల్ కాలువ సర్వేనెంబర్.38,40,41, భూముల నుండి కెనాల్ కాలువను పూడ్చినవారు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకొని కెనాల్ కాలువను పునరుద్ధరణ చేయాలని కల్లెడ గ్రామస్తులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదిపై జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వోత్తుల ర్యాలీ





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 22(ప్రజాజ్యోతి) :**
పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే.. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రు సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వోత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పి తెలియజేసారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.


# వర్ధన్నపేట ప్రింట్ మీడియా అధ్యక్షునికి సన్మానం



**వర్ధన్నపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :**
వర్ధన్నపేట ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మల్లెపాక కుమారస్వామిని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా సమాజంలో మరింత అత్యున్నత స్థానానికి చేరుకుని, అటు సమాజానికి, ఇటు ప్రజానీకానికి ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో మల్లెపాక రాములు, తాండ్ర రవీందర్, తూల్ల రాజు, దుపెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు....

**-గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద..**
**-ఆరోగ్య శ్రీ లో వర్తించని ఆపరేషన్..**
**- మద్య తరగతి కుటుంబం నానా అవస్థలు**


NIZAM'S INSTITUTE OF MEDICAL SCIENCES
MEDICAL RECORDS DEPARTMENT
ESTIMATION CERTIFICATE
PARTICULARS — AMOUNT
HOSPITAL BED CHARGES
INVESTIGATION CHARGES
DRUGS & DISPOSABLES
SURGERY/PROCEDURE CHARGES
IMPLANT CHARGES
PROFESSIONAL CHARGES
MISCELLANEOUS
TOTAL AMOUNT
MEDICAL SUPERINTENDENT



**పర్వతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :**
పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన బోంపెల్లి వేణుగోపాల్ రావు హైదరాబాద్ లోని ప్రైవేట్ జాబ్ చేస్తు చాలి చాలని జీతంతో తన భార్యను పోషించుకుంటు అద్దేఇంట్లో ఉంటు జీవితం కోనసాగిస్తున్న తరుణంలో విధి ఆడే వింత నాటకంలో ఒక్కసారిగా వారి కుటుంబాన్ని గుండేపోటు అనే మహమ్మారి కభలించింది.. ఒకవైపు చాలిచాలని జీతం స్వగ్రామంలో పోలంకాని కనీసం ఉండటానికి ఇల్లుకుడా లేని పరిస్థితి..గుండెలో ముడు బ్లాకులు ఉన్నాయని బెలున్స్ ద్వారా ఆపరేషాన్ చేయిస్తేనే బ్రతుకుతాడని ఆరోగ్య శ్రీ లో వర్తించదని ఐదు లక్షలు రూపాయలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పగా స్థానిక కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు తిసుకువెళ్ళగా రెండున్నర లక్షల రూపాయలు సియంఆర్ ఎఫ్ ఎల్వోసి ద్వార ఇప్పించంగా ఇంకా రెండున్నర లక్షల రూపాయలు లేక ఆపరేషన్ చేయించుకోలేదని దాతలు ముందుకు వచ్చి తనకు ఆర్థిక సహాయం చేయాలని బాదితుడు వేణుగోపాల్ రావు అతని భార్య వెడుకుంటున్నారు.దయచేసి చేసి ఆర్థిక సహాయం చేయదలచిన వారు బాదితుడి ఫోన్ పే గోగుల్ పే గాని ఫోన్ నెంబర్ 9491176210 లేదా బ్యాంకు అకౌంట్ నెంబర్ కెనరా బ్యాంకు అకౌంట్ నెంబరు 110126379345 IFSC NO:CNRB0013607 చేయమని వేడుకుంటున్నారు.

# ఇసుక లారీల అధిక లోడుకు బ్రేక్

**-4 ఇసుక లారీలు పట్టివేత**
**-ఎస్సై కే.పవన్ కుమార్**





**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :**
మహాదేవపూర్ మండలంలోని ఎల్ అండ్ టి రోడ్డు మేడిగడ్డ వద్ద ఎస్సై కె.పవన్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహించగా పంకెన క్వారీ నుండి వస్తున్న ఇసుక లారీలను ఆపి వాటి యొక్క వే బిల్లులను తనిఖీ చేయగా, నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను కలిగి ఉన్నాయనే అనుమానం వచ్చి, ఎస్ఐ కుదురుపల్లి వద్ద ఇసుకతో కూడిన లారీలను బరువు తూగించగా 4 లారీలు నిర్దేశించిన బరువు కంటే అధిక లోడు ఇసుకను కలిగి ఉన్నాయి. వెంటనే 4 లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అవగాహన సదస్సు.

**-గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి.**
**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబరు 22, ప్రజా జ్యోతి :**
ఆరోగ్యవంత మైన జీవనశెలిలో భాగంగా గర్భిణులు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు యోగ, ధ్యానాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం వరంగల్ కాకతీయ వైద్య కళాశాల సమావేశ మందిరంలో ఆర్య జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లకు క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండేందుకు గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడే యోగ, ధ్యానం ఆసనాలతోపాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పౌష్టికాహారం, యోగ, ధ్యాన ఆసనాలు, ఇతర ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన వివిధ అంశాలను గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మండల స్థాయిలో అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించే విధంగా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మూడు పద్ధతులను గర్భిణీ స్త్రీలు పాటించడం వలన శ్రేష్టమైన సంతానం కలుగుతుందని అన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**మొగుళ్లపల్లి అక్టోబర్ 22ప్రజాజ్యోతి:**

గత వారం రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ సోమవారం రాత్రి మరణించిన సూత్రపు రాకేష్ మృత దేహాన్ని మంగళవారం రోజు తన స్వగృహంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ సందర్శించి మృతదేహానికి ఘనంగా నివాళు లార్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జన్నే కమలాకర్, జన్నే సదయ్య,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**రఘునాథపల్లి, ఆగస్టు 22( ప్రజాజ్యోతి) :**

రఘునాథపల్లి మండలం రామన్నగూడెం గ్రామంకు చెందిన బిఆర్ఎస్వి కో ఆర్డినేటర్ రావుల తిరుమల్ రెడ్డి నాన్నమ్మ రావుల నర్సమ్మ ఇటీవల మృతిచెందగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యలు పరామర్శించారు. మంగళవారం రామన్నగూడెంలో తిరుమల్ రెడ్డి నానమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజ్యయలు నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా కే.వాసుదేవ రెడ్డి. రాష్ట్ర రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మాజీ జడ్పీటీసీ మారపాక రవి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు కందుకూరి ప్రభాకర్, బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్. బిఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, సీనియర్ నాయకులు, బొంగు అయిలయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి..






**-రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కల్పించాలి.**

**-రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలి.**

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబరు 22, ప్రజా జ్యోతి :**

జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ పి. ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డి.ఆర్.ఎస్.సి) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, పోలీస్, రవాణా, మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. వరంగల్ ఎన్ఐటీ తో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్, సత్యనారాయణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిశు గృహమును సందర్శించిన కలెక్టర్..






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబరు 22, ప్రజా జ్యోతి :**

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ ప్రత్యేక దత్తత విభాగం శిశు గృహమును మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా వసతులను పరిశీలించారు అనంతరం జిల్లా సంక్షేమ అధికారి, బాలల సంక్షేమ సమితి, బాలల పరిరక్షణ విభాగం, శిశుగృహ అధికారులతో సమీక్ష నిర్వహించారు, కాగా శిశు గృహలో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వదిలివేయబడిన పిల్లలకు, సరెండర్ చేసిన పిల్లలకు, రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు ఆయా జిల్లాల బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాలమేరకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేసారు. ప్రస్తుతం 11 మంది పిల్లలు ఆశ్రయం పొందుచున్నారని ఒకరికి దత్తత ప్రక్రియకు ఎంపిక కాబడగా మరో ఇద్దరు టైం లైన్ లో ఉన్నారని, మిగతా వారు రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలని తెలియచేసారు. ప్రస్తుతం ఒకే శిశు గృహలో రెండు యూనిట్లు కొనసాగుచున్నవని దీనివల్ల నిబంధనల ప్రకారం కెపాసిటీ సరిపోదని తెలియచేయగా హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలను కలిపి హనుమకొండ సెంటర్ పాయింట్ గా ఒక యూనిట్, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఒక యూనిట్ గా కలిపి మహబూబాబాద్ జిల్లాను సెంటర్ పాయింట్ గా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అలాగే వెకెన్సీలో ఉన్న ఆయా పోస్టుల గురించి రాష్ట్ర సంచాలకులకు తెలియచేసి నియామక ఏర్పాట్లకోసం చర్యలు తీసుకోవాలని జిల్లాల్లో లోని జి ఎం హెచ్ మదర్ మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు అందించాలని ఆదేశించారు.

## స్నేహితునికి నివాళులర్పించిన పదవ తరగతి స్నేహితులు



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన కప్పల వీరాంజనేయులు (40), ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వీరాంజనేయులు తో కలిసి కొడకండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు వీరాంజనేయులు దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లలకు స్నేహితులుగా ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన టీయుడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యం

**-స్టేట్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్**

**కేసముద్రం, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**

జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని, జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను లాంచనంగా సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని, ఈ మేరకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించడానికి,



సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు. సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల, పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కేసముద్రం మండల నాయకులు, జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, గంట మహేందర్ రెడ్డి, దూదికట్ల రామాచారి, బండారు మధు, పిన్ని రాము, చలమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టిపీయుఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 23న ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్మాగ్రహ దీక్షను జయప్రదం చేయండి

**-ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి**

**-ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే వరకు విశ్రమించేది లేదు**

**-టిపీయుఎస్ మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజ్**

**బచ్చన్నపేట అక్టోబర్ 22(ప్రజాజ్యోతి):**

పెండింగ్ బిల్లులను బిల్లుల పరిష్కారం కోరుతూ నవంబర్ 23న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్మాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని బచ్చన్నపేట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపీయు ఎస్)మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి నవీన్ అన్నారు. మంగళవారం బచ్చన్నపేట లో వారు విలేకరులతో మాట్లాడుతూ. పెండింగ్ లో వున్న డిఎ,పీఆర్సీ.బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష అన్ని డీఏలను ఏరియర్స్ తో సహ చెల్లించాలన్నారు. పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు.ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ద్వారా వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే డిఏ, పి ఆర్ సి, పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూస్తునే ఉన్నారని.గత ప్రభుత్వం చేసిన గాయాలను మాన్పించేలా నేటి ప్రభుత్వమైనా ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందని ఉపాధ్యాయులు భావించారన్నారు . దశాబ్దాల కాలంగా ఒకటవ తేదీన జీతాల చెల్లింపు ఆనవాయితీని కొనసాగించడమే పెద్ద బహుమతి అన్నట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం. సరికాదన్నారు.ఇచ్చిన కనీస హామీలను నెరవేర్చాల్సిన బాధ్యతను మరిచి ఐదు డిఏలు, ఉపాధ్యాయులు ఉద్యోగులు వారి ఖాతాల నుండి రావలసిన జిపిఎఫ్ లు, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు, మొదలైన ఏరియర్స్ బిల్లులు ఈ కుబేర్ ద్వారా రావలసిన అనేక పెండింగ్ బిల్లులు పేరుకుపోయి ఉంది. అకౌంట్ లో అనుకాక పోవడం పట్ల ఉపాధ్యాయులు వారి కుటుంబాలు తమ అవసరాల సర్దుబాటుకై ఇబ్బంది పడుతున్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకోవడం పట్ల తాత్సారం ప్రదర్శిస్తూ జాప్యం చేయడాన్ని తవన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉద్యమానికి అండగా నిలబడి సమస్యలు సాధించుకుందామన్నారు.

# బురద నీటిలో రైతు వేదిక ప్రవేశ ద్వారం

**- ఇబ్బందులు పడుతున్న రైతులు**

**దామెర, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):**

బురద నీటితో రైతు వేదిక ప్రవేశ ద్వారం మునిగి పోయింది. దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలోని రైతు వేదిక మెయిన్ ఎంట్రన్స్ మురుగు నీటితో నిండి పోయింది. గ్రామంలో రోజు వారి ఉపయోగించిన మురుకు నీళ్లు రైతు వేదిక ముందు నిలువ ఉంటున్నాయి. దీంతో రైతులు రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ తదితర పనుల నిమిత్తం రైతు వేదికకు వచ్చి ఈ మురుకు నీటితో ఇబ్బందులు పడుతున్నారు. బురద నీటిని దాటితేనే రైతు వేదికలోకి వెళ్లేందుకు వీలుంది. దీంతో రైతు వేదికకు వచ్చే రైతులు అధికారుల తీరుతో మండి పడుతున్నారు. ఒగ్లాపూర్ క్లస్టర్ కు సంబంధించిన రైతు వేదికను తక్కళ్లపహాడ్ గ్రామంలో నిర్మించారు. దీంతో ఒగ్లాపూర్ క్లస్టర్ పరిధిలో నుండి వివిధ గ్రామాల నుండి రైతు వేదికకు వచ్చే రైతులు రైతు వేదిక లోపలి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రైతు వేదిక పక్కన భూమి కలిగి ఉన్న వ్యక్తి నీళ్లు వెళ్లకుండా అడ్డు కట్ట వేయటం వల్లనే నీళ్లు రైతు వేదిక ముందు నిలువ ఉంటున్నట్లు గ్రామస్తులు చెపుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నీళ్లు నిలువ



ఉండకుండా చూసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# చెరువులో ఈదుకుంటూ వెళ్లి సమస్యను పరిష్కరించిన అధికారులు



**దేవరుప్పుల అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):-**

మండలంలోని ధర్మపురం గ్రామ సబ్ స్టేషన్ పరిపరిధిలోని 11కేవీ లైన్ చెరువులో బ్రేక్ డౌన్ అయింది. దీంతో రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ అధికారులు అన్ మ్యాన్ వర్కర్ గుగులోతు చందర్, ఏఎల్ఎం మహమ్మద్ రహమాన్ చెరువులో ఈదుకుంటూ వెళ్లి ఇన్సులేటర్ ను చేంజ్ చేసి సమస్యను పరిష్కరించారు. సహాసం చేసి సమస్యను పరిష్కరించిన వారిని పలువురు అభినందించారు. ఏఈ నరసింహారెడ్డి తదితరులున్నారు.

# అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ సీజ్




**దామెర, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):**

అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు సీజ్ చేశారు. మంగళవారం గూడెప్పాడ్ నుండి హనుమకొండ వైపు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాన్ని దామెర క్రాస్ వద్ద పోలీసులు సీజ్ చేశారు. పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. అనుమతులు లేని అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై దామెర పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గడిచిన పది రోజుల్లో రెండవ సారి దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మొరం తరలిస్తున్న వాహానాలను పోలీసులు సీజ్ చేశారు.

# ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారిగా శ్రీరాం రవీందర్



**పరకాల అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)**

ఆర్యవైశ్య సంఘం హనుమకొండ జిల్లా కోశాధికారిగా పరకాల కు చెందిన శ్రీరాం రవీందర్ ఎన్నికయ్యారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమిటీని ఎన్నుకోగా రవీందర్ కు కోశాధికారి పదవి దక్కింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకంతో ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రవీందర్ నియామకం పట్ల పరకాల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) :**

వివాహిత మహిళను అత్యాచారం చేశారు అనే ఫిర్యాదు మేరకు కొడకండ్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చింత రాజు నిందితుడి పై కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి నిందితుడిని మంగళవారం రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వారు హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలి




**తొర్రూరు,అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) :**

రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రార్ధన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిఆర్ టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ తొర్రూరు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం,నాయకులు శంకర్ నాయక్, రవీందర్, రంజాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జయంత్ అకాల మృతి..

**కేసముద్రం , అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి ):**



కేసముద్రం మండలం సబ్ స్టేషన్ గ్రామ పంచాయతీ కి చెందిన గుగులోతు జయంత్ (2) మంగళవారం అకాలంగా మృతి చెందాడు. గ్రామస్తులు, మృతుని తల్లితండ్రులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..జయంత్ గత 3రోజుల క్రితం జ్వరం భారినపడినట్లు తెలిపారు. నిద్రిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు గుర్తించారని తెలిపారు.జయంత్ అకాల మృతి పట్ల తల్లితండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కాగా జయంత్ మృతి తో తండాలో విషాదఛాయలు అలుమకున్నాయి.

# అక్రమ దందాలపై టాస్క్ ఫోర్స్ నజర్





**- అనుమతి లేని బాణాసంచా డంప్ సీజ్**

**- దీపావళి పండుగ వేళ.. పటాకుల దందా**

**- సుమారు 1 కోటి 80 లక్షల రూపాయల విలువగల బాణాసంచా సీజ్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**

నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా సాగిస్తున్న ఫైర్ క్రాకర్స్ దందాకు టాస్క్ ఫోర్స్ పోలీసులు చెక్ పెట్టారు. దాదాపు 1కోటి 80 లక్షల రూపాయల విలువైన వివిధ రకాల టపాసులను సీజ్ చేశారు. టాస్కోస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దీపావళి పండుగల వేళ వరంగల్ నగరంలో పటాకుల అక్రమ దందా జోరుగా నడుస్తోంది. పండగ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే భారీగా తెచ్చి గోదాముల్లో నింపేస్తున్నారు. అనుమతులతో పాటు కనీస భద్రతా చర్యలు కూడా తీసుకోకుండానే నిల్వ చేస్తున్నారనే పక్కా సమాచారంతో వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల తనిఖీల్లో పెద్ద ఎత్తున ఫైర్ క్రాకర్స్ డంపులు బయటపడ్డాయి. వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి టాస్క్ ఫోర్స్ ఎసిపి ఎ. మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ లు మరియు మట్టెవాడ, ఇంతేజారగంజ్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు నగరంలోని పాత బీట్ బజార్ లోని వజినేపల్లి రమేష్ బ్రదర్స్ షాప్ మరియు శ్రీ సాయి ఫైర్, క్రాకర్స్ నందు తనిఖీ చేయగా సుమారు 1 కోటి 80 లక్షల రూపాయల విలువ గల ఫైర్ క్రాకర్స్ (బాణాసంచా) పర్మిషన్ తీసుకోకుండానే అమ్మడానికి అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించినారు. విచారణలో భాగంగా దీపావళి పండగల సీజన్ నేపధ్యంలో వరంగల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కొందరు వ్యాపారులు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పటాకులు తెప్పిస్తూ ఎలాంటి పర్మిషన్లేకుండానే డంప్ చేస్తున్నట్లు తేలిందని తెలిపారు.

బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకొండి

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు సూచన**

తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రైవేట్ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆధాలత్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇట్టి దాడులలో ప్రతిభ కనబరిచిన టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఇన్స్పెక్టర్ ఎల్. పవన్ కుమార్, ఆర్ఎస్సై శరత్ కుమార్ మరియు సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# లీవ్ మాన్యువల్ మార్చాలి





**- పని భారం తగ్గించాలి**

**- మామునూరు ఫోర్త్ బెటాలియన్ పోలీసు కుటుంబ సభ్యుల రాస్తారోకో**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టి.జి.ఎస్.పి) లో లీవ్ (సెలవు) మాన్యువల్ మార్చాలని, పనిభారం తగ్గించాలని ఫోర్త్ బెటాలియన్ లో పనిచేస్తున్న పోలీస్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని రంగశాయిపేట గవిచర్ల క్రాస్ రోడ్ జంక్షన్ లో పోలీస్ కుటుంబాలకు చెందిన మహిళలు రాస్తారోకో చేశారు. ఒకే రాష్ట్రం.. ఒకే పోలీస్.. విధానాన్ని అమలుపరచాలని రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి వచ్చే రికార్డు పద్ధతిని తీసివేయాలని, పని భారాన్ని తగ్గించాలన్నారు. కుటుంబ పరిస్థితులకు అనుగుణంగా ఐదు సంవత్సరాల ఫిక్స్డ్ పోస్టింగ్ ఇవ్వాలని, ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. బెటాలియన్ వ్యవస్థలో కూడా సివిల్, ఏఆర్ పోలీసులకు ఉన్న విధానాన్ని అమలు పరచాలని కోరారు. కామన్ మెస్ ను తీసివేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో వల్ల జంక్షన్ లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్, మామునూరు ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్ వారితో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు. మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం, మామునూరు సిఐ రమేష్ ఇతర సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.